


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**ఆదివారం** ఏప్రిల్ 21 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత
ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:త్రయోదశి రా12.46
వరకువారం:ఆదివారం(భానువాసరే) నక్షత్రం:ఉత్తర సా5.02
వరకుయోగం:వ్యాఘాతం తె3.41 వరకుకరణం:కౌలువ
ఉ11.45 వరకుతదుపరి తైతుల రా12.46 వరకు
వర్జ్యం:రా2.18 - 4.04దుర్ముహూర్తము:సా4.32 -
5.22అమృతకాలం:ఉ9.03 - 10.50
రాహుకాలం:సా4.30 - 6.00
యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 197 వైఎస్ఆర్/కడప ఆదివారం 21 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 197 YSR/KADAPA Sunday, 21 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# భారత్‌లో మస్క్ పర్యటన వాయిదా



ఇంటర్నెట్‌డెస్క్: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)టెస్లా చీఫ్ ఎలాన్‌మస్క్ భారత్ పర్యటన వాయిదా పడింది. విద్యుత్ కార్ల తయారీ సంస్థకు చెందిన అతి ముఖ్యమైన బాధ్యతల కారణంగా తన పర్యటన ఆలస్యమవుతోందని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించేందుకు ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. మీడియా కథనాల ప్రకారం.. ఆయన ఈ నెల 21, 22 తేదీల్లో మనదేశంలో పర్యటించాల్సి ఉంది. ఈ రెండు రోజుల ప్రణాళికలో ప్రధాని మోదీ-మస్క్ కీలక భేటీ కూడా ఒకటి. అనంతరం వారు పెట్టుబడుల గురించి ప్రకటన చేస్తారని అంతా భావించారు.ఈ ఏడాదిలో భారత పర్యటన, ప్రధాని మోదీ భేటీని ధ్రువీకరిస్తూ కొద్దిరోజుల క్రితం మస్క్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల దీని గురించి ప్రధాని మోదీని అడగ్గా.. "భారత్‌కు పెట్టుబడులు రావాలని నేను కోరుకుంటా. ఇక్కడ ఎవరు పెట్టుబడి పెట్టారనేది ముఖ్యం కాదు. కానీ, తయారీరంగంలో మన దేశ ప్రజల స్వేదం ఉండాల్సిందే. మన మాతృభూమి ప్రత్యేకత ఉండాలి. అప్పుడే మన యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి" అని వ్యాఖ్యానించారు.ఈసందర్భంగా తన అభిమానిని అంటూ మస్క్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందిస్తూ.. "మోదీ మద్దతుదారును అంటూ మస్క్ చెప్పారు. వాస్తవానికి ఆయన భారత్‌కు మద్దతుదారు. 2015లో నేను టెస్లా ఫ్యాక్టరీని సందర్శించినప్పుడు ఆయన తన కార్యక్రమాలను రద్దు చేసుకుని మరీ నాతో సమావేశమయ్యారు. తన ఫ్యాక్టరీ మొత్తాన్ని చూపించారు. ఆయన దృక్పథం ఏంటో నాకు అర్థమైంది" అని తెలిపారు.భారత్‌లోకి టెస్లా (%ఉవంశ్రీఖ%) ప్రవేశంపై గతకొన్నేళ్లుగా చర్చ జరుగుతోంది. అత్యధిక జనాభా ఉన్న దేశాల్లో విద్యుత్తు కార్ల వినియోగం అవసరమని గతంలో మస్క్ అభిప్రాయపడ్డారు. తయారీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలం కోసం టెస్లా వివిధ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించినట్లు సమాచారం. మహారాష్ట్ర, గుజరాత్ ఆకర్షణీయ ప్రతిపాదనలను వారి ముందుంచినట్లు, తెలంగాణ ప్రభుత్వంతోనూ చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. దాదాపు 2-3 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడి పెట్టొచ్చని సమాచారం. ఈ నేపథ్యంలోనే, ఈ కుబేరుడు పలువిషయాల్లో మనకు అనుకూలంగా స్పందిస్తున్నారు. యూఎన్ఎస్సీలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడం అసంబద్ధమని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

# కుప్పంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు..

## కేక్ కట్ చేసిన నారా భువనేశ్వరి



కుప్పం పట్టణం: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో) చిత్తూరు జిల్లా కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుప్పం పురపాలక పరిధిలోని సామగుట్టపల్లె వద్ద ఉన్న కదరిబండ నరసింహస్వామి దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు చేశారుఅనంతరం సామగుట్టపల్లెలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. కుప్పం తెదేపా కార్యాలయంలో ముస్లిం మైనారిటీ మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతపురం జిల్లాలోని కణేకల్‌లో విద్యార్థులు, తెదేపా నాయకులతో కలిసి చంద్రబాబు కేక్ కోశారు.తెదేపా అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు. రాయలసీమ తెదేపా నేత శ్రీధర్.. శ్రీవారి ఆలయం అఖిలాండం వద్ద 750 టెంకాయలు కొట్టారు. 7.50 కిలోల కర్పూరం వెలిగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అమిత్ షాకు సొంత కారు లేదట..



గాంధీనగర్: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)గుజరాత్ లోని గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర హోంమంత్రి, భాజపా నేత అమిత్ షా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు మొత్తం రూ.36 కోట్ల స్థిర, చరాస్తులు ఉన్నట్లు ప్రకటించారు. ఇప్పటికీ తనకు సొంత కారు లేదని పేర్కొన్నారు.నామినేషన్ వివరాల ప్రకారం.. అమిత్ షాకు రూ.20 కోట్ల చర, రూ.16 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. తన భార్య సోనాల్‌కు రూ.31 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. కేంద్రమంత్రికి రూ.72 లక్షల విలువైన ఆభరణాలు, ఆయన సతీమణికి రూ.1.10 కోట్ల విలువైన నగలున్నాయి. అమిత్ షా పేరు మీద రూ.15.77లక్షల రుణం, సోనాల్ పేరు మీద రూ. 26.32లక్షల రుణం ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు.మోదీ మూడోవిడతకే ఈ ఎన్నికలు: రిజర్వేషన్ల జోలికి వెళ్లం: అమిత్ షా2022-23లో కేంద్రమంత్రి వార్షికాదాయం రూ.75.09లక్షలుగా ఉండగా.. ఆయన సతీమణి రూ.39.54లక్షలు ఆర్జించారు. ఎంపీగా అందుకునే వేతనంతో పాటు భూమి, ఇంటి అద్దెలు, వ్యవసాయం, షేర్లు, డివిడెండ్ల నుంచి తనకు ఆదాయం వస్తున్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. వృత్తిరీత్యా తాను రైతునని, సామాజిక కార్యకర్తనని వెల్లడించారు. తనపై మూడు క్రిమినల్ కేసులు నమోదైనట్లు ప్రకటించారు.గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా రెండో సారి అమిత్ షా పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన దాదాపు 5.57లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు. తాజా ఎన్నికల్లో కేంద్రమంత్రికి పోటీగా కాంగ్రెస్ తమ పార్టీ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు సోనాల్ పటేల్‌ను రంగంలోకి దించింది. ఈ స్థానానికి మూడో విడతలో భాగంగా మే 7వ తేదీన పోలింగ్ జరగనుంది.

# తెలంగాణ పాలిటెక్నిక్ లెక్చరర్ పోస్టులకు..

## ర్యాంకింగ్స్ జాబితా విడుదల



హైదరాబాద్: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్ పోస్టులకు నిర్వహించిన రాతపరీక్షలో ప్రతిభ ఆధారంగా జనరల్ ర్యాంకుల జాబితాను (జీఆర్ఎల్) టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.ఈ జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు వెల్లడించింది. మొత్తం 247 లెక్చరర్ పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబరులో పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 4 నుంచి 8వ తేదీ వరకు సబ్జెక్టుల వారిగా నిర్వహించిన పాలిటెక్నికల్ లెక్చరర్ పరీక్షలు రాసిన అభ్యర్థుల మెరిట్ ఆధారంగా జనరల్ ర్యాంకింగ్స్ విడుదల చేసింది. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఎప్పటినుంచి అనే సమాచారం తర్వాత ప్రకటిస్తామని టీఎస్‌పీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది.

# అవి డ్రోన్లు కాదు... మాకు ఆటబొమ్మలే...

## ఇజ్రాయెల్‌ను హేళన చేసిన ఇరాన్




ఇంటర్నెట్ డెస్క్: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ వేడెక్కాయి. శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్ లోని మూడో అతి పెద్ద నగరమైన ఇస్ఫహాన్‌లో పేలుళ్లు సంభవించాయి.ఇది ఇజ్రాయెల్ ) ప్రతీకార దాడేనంటూ అమెరికా చెప్పగా.. టెల్ అవీవ్, టెహ్రాన్ మాత్రం దీన్ని ధ్రువీకరించలేదు. తాజా పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్ అబ్దుల్లాహియాన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. దాడులకు ఉపయోగించినవి తమకు ఆటబొమ్మల్లాంటివంటూ ఇజ్రాయెల్‌పై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఇదే సమయంలో అవసరమైతే తమ స్పందన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.అమెరికాలోని న్యూయార్క్ పర్యటనలో ఉన్న హొస్సేన్.. అగ్రరాజ్య భద్రతా మండలి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి మీడియాతో మాట్లాడుతూ.. "శుక్రవారం జరిగింది దాడే కాదు. అవి డ్రోన్లు కాదు.. మా పిల్లలు ఆడుకునే ఆటబొమ్మల్లాంటివి. మా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ఎలాంటి సాహసం చేయలేదు కాబట్టి.. ఇప్పుడు మేం ప్రతిచర్యకు దిగట్లేదు. కానీ ఒకవేళ ఆ దేశం మాకు నష్టం కలిగించేలా తీవ్ర నిర్ణయాలు తీసుకుంటే మాత్రం.. మా ప్రతిస్పందన చాలా వేగంగా, కఠినంగా ఉంటుంది. దానికి వాళ్లు పశ్చాత్తాపపడాల్సి ఉంటుంది" అని నెతన్యాహు సర్కారును హెచ్చరించారు.ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడి!ఇరాక్‌లోనూ దాడులు..ఇదిలా ఉండగా.. ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న స్థావరాలపై శనివారం తెల్లవారుజామున దాడులు జరిగాయి. మొత్తం ఐదు పేలుళ్లు సంభవించగా.. ఈ ఘటనలో కనీసం ముగ్గురికి గాయాలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించారు. ఈ పేలుళ్లకు కారణమేంటనేది ఇంకా స్పష్టత రాలేదు. తాజా ఘటనతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి.ఈ నెల 13న మూడు వందలకుపైగా డ్రోన్లు, క్షిపణులతో భారీ స్థాయిలో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడినప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకారంతో రగిలిపోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంతో ప్రతీకార దాడులు మొదలైనట్లు అంతా భావించారు. అయితే, ఇరాన్ మాత్రం ఖండించింది. తమ గగనతలంలో కనిపించిన అనుమానాస్పద వస్తువులను యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ తుపాకులతో నేలకూల్చామని, ఆ సందర్భంగా పేలుళ్లు జరిగాయని పేర్కొంది. ఇజ్రాయెల్ దాడి చేసినట్లు అధికారికంగా ప్రకటించలేదు. అటు టెల్ అవీవ్ కూడా దీనిపై స్పందించేందుకు నిరాకరించింది.

# జననేత వెంట అభిమాన ప్రవాహం



అనకాపల్లి జిల్లా: ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మళ్లీ జగనే సీఎం కావాలంటూ జనం ముక్తకంఠంతో చెబుతున్నారు.బస్సు యాత్ర వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. జననేత కోసం జనం మండే సూరీడును సైతం లెక్క చేయడం చేయడం లేదు. దారి పొడవునా తీన్‌మార్‌లు, డప్పుల సందడితో ఎక్కడ చూసినా అభిమానులు సందడి చేస్తున్నారు. బస్సు యాత్ర జన ప్రవాహాన్ని తలపిస్తోంది. 19వ రోజు అనకాపల్లి జిల్లా గొడిచర్ల నైట్ స్టే పాయింట్ నుంచి సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం గొడిచర్ల నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి సీఎం జగన్‌ను పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి, నర్సీపట్నం, మాడుగుల, చోడవరం నియోజకవర్గాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు కలిశారు. పలువురు పార్టీ నేతలు, సీనియర్ కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ.. వారి యోగక్షేమాలను సీఎం జగన్ అడిగి తెలుసుకున్నారు. పార్టీ నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.కాగా, సీఎం జగన్ శుక్రవారం రాత్రి బస చేసిన గోడిచర్ల ప్రాంతం సీఎం జగన్ బస్సు యాత్ర ప్రారంభమైంది. నక్కపల్లి, పులపర్తి, యలమంచిలి బైపాస్ మీదుగా అచ్యుతాపురం చేరుకుని భోజన విరామం తీసుకుంటారు. అనంతరం నరసింగపల్లి మీదుగా సాయంత్రం 3.30 గంటలకు చింతపాలెం వద్దకు సీఎం జగన్ చేరుకొని బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. బయ్యవరం, కశింకోట, అనకాపల్లి బైపాస్, అసకపల్లి మీదుగా చిన్నయపాలెం వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి సీఎం జగన్ చేరుకుంటారు.

# ఘణంగా నవ్యాంధ్ర నిర్మాత, స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.

## రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్.



మదనపల్లి ఏప్రిల్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఘణంగా నవ్యాంధ్ర నిర్మాత, స్వర్ణాంధ్ర సృష్టికర్త టిడిపి అధినేత మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం చంద్రబాబు నాయుడు 74 వ జన్మదిన వేడుకలను స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు పార్టీ కార్యాలయం లో నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి, అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అర్జె వెంకటేష్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు. నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నవ్యాంధ్ర అభివృద్ధికి రాచ బాటలు వేశారని కొనియాడారు. నిత్యం ప్రజల కోసం ఆలోచించే నాయకుడు, ముందు చూపు కలిగిన రాజకీయ నేత చంద్రబాబు నాయుడని వెల్లడించారు. శ్రీవారి ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని, 2024 లో ఏపి ముఖ్య మంత్రి గా సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తి లక్ష్మన్న, రామన్న, అన్వర్ భాష, విజయమ్మ, పూల మురళి, రాటకొండ గగన్, నాదెళ్ల అరుణ్ తేజ, పెర పలి మధుబాబు, గండికోటగణేష్, గణేష్ రెడ్డి, ఉమేష్, ప్రభాకర్, రామ్మూర్తి, రాజేష్ లు పాల్గొన్నారు.

# ఒంగోలులో జనం కోసం జనార్ధన్ కార్యక్రమం .



ఒంగోలు ఏప్రిల్ 21 (తరణం బ్యూరో) ఒంగోలు నగరంలోని 22వ డివిజన్ నందు జనం కోసం జనార్ధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, డివిజన్ లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు, చంద్రబాబు ఒక విజన్ ఉన్ననాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు అత్యవసరమన్నారు. ఈ డివిజన్ నందు ఏర్పాటు చేసిన వేదిక నందు వైసీపీ పార్టీకి చెందిన జడా సుజన్, జడా సుమన్, కుట్టుబోయిన మహేంద్ర ఆ పార్టీని వీడి జనార్ధన్ సమక్షంలో టీడీపీ లోకి రావడం జరిగినది. ఈ కార్యక్రమం లో షేక్ రియాజ్ ,యోగయ్య యాదవ్ ,మాగుంట రాఘవరెడ్డి , తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# పత్తి రాజు గారి పల్లి లో సీతారాముల కళ్యాణంలో ముఖ్యఅతిథిగా హాజరైన వీరబల్లి ఎంపీపీ శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి



అన్నమయ్య ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లె మండలం మట్లి గ్రామ పరిధిలోని పత్తి రాజు గారిపల్లెలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు వీరబల్లి ఎంపి పి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని మండలం అభివృద్ధి పథంలో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థించిన వీరబల్లె ఎంపీపీ శ్రీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి .ఈ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మోడం నాగ భూషణం మట్టి సింగల్ విండో అధ్యక్షుడు రామాంజులు రెడ్డి మట్లి గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# కూటమిని గెలిపించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధం

## ..భీశెట్టి బాబ్జి లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు




(విశాఖపట్నం.ఏప్రిల్ 20, తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే తెలుగుదేశం, జనసేన,బీజేపీ ల ఎన్డీయే కూటమి గెలవాల్సిన అవసరం ఉందని దానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు.శనివారం విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు,రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనా లోపాలు,రాజకీయ విద్వేషాలు, కుంటుపడిన అభివృద్ధి, పూర్తి కానీ త్రాగు,సాగునీరు ప్రాజెక్టులు తదితర అంశాలపై లోతుగా విశ్లేషించి జయప్రకాష్ నారాయణ్ కూటమికి సంపూర్ణ మద్దతు పలికారని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలో కి నెట్టేసారని భీశెట్టి ఆరోపించారు,రాష్ట్రంలో యువతకి ఉపాధి అవకాశాలు లేవని,సర్పంచులు,ఎంపిటిసిలు,ఎంపీపీలు,జిల్లా పరిషత్ చైర్మన్ లు,మునిసిపల్ చైర్మన్ లు,కార్పొరేషన్ చైర్మన్ లు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారని,స్థానిక ప్రభుత్వాలకు కేంద్రం ఇచ్చిన నిధులుకుడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందని అన్నారు,ఉత్తరాంధ్ర లో ఉపాదిలేక ప్రజలు వలసలు పోయారని,రైతులు తమ పంటలు గిట్టుబాటు కాక ఆందోళన చెందుతున్నారని, రాష్ట్రంలో 19.5 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చెయ్యడంలో విఫలమైందని ఆరోపించారు,ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్ట్ కి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిధులు విడుదల చెయ్యలేదో మంత్రులు,ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశారు,జేపీ కూటమికి మద్దతు ఇచ్చిన తరువాత రాష్ట్రంలో కూటమికి విజయ అవకాశాలు పెరిగాయని తటస్థంగా ఉండే ఓట్లు కూటమికి పడతాయని ఆయన అన్నారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రంలో ని కొన్ని ప్రాంతాల్లో కూటమి తరపున ఇప్పటికే ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రతిని ఎమ్.ఎస్.ఎన్.మూర్తి,పార్టీ సీనియర్ నాయకుడు పక్కి శంకర్,మహిళా నేత బి.రాజ శ్రీ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులు పై అవగాహన ప్రతి ఒక్కరికి తప్పనిసరి





రాయచోటి ఏప్రిల్20 తరణం ప్రతినిధి అసంక్రమిత వ్యాధులు పై అవగాహన ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం మండలం లోని చింతపర్తి పి.హెచ్.సి పరిధిలోని మూరివాండ్ల పల్లి లో 104 సేవల కార్యక్రమంలో భాగంగా హాజరైన ప్రజలకు షుగర్,బి.పి,క్యాన్సర్,గుండె జబ్బులు,వడదెబ్బ లపై డాక్టర్ భానుప్రకాశ్ అధ్యక్షత న అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం ప్రస్తుతం ప్రతి ఐదు మందిలో ఒకరు ఏదో ఒక అసంక్రమిత వ్యాధులు తో బాధపడుతున్నారు.అసంక్రామి త వ్యాధులు అంటే ఒకరి నుండి మరికరికి వ్యాప్తి చెందవు.ఆ జబ్బులు షుగర్,బి.పి,కాన్సర్,థైరాయిడ్,పక్షవాతం, గుండెసంబంధ జబ్బులు,దంత మరియు కంటి సమస్యలు, స్థూలకాయం వంటివి.ప్రపంచంలో కెల్లా మన దేశంలోనే షుగర్ వ్యాధి గ్రస్థులు ఎక్కువ మంది ఉన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం కూడా వీటికి ఒక కారణం. షుగర్ వల్ల రానురాను శరీరంలో ని అవయవాలు క్రమంగా దెబ్బతింటాయి.అవి కిడ్నీలు, గుండె,కాలేయం, దంతాలు, కళ్ళు,నాడీ వ్యవస్థ మొదలైనవి.ఈ జబ్బులన్నిటికి ముఖ్య కారణాలు 1.వంశపారంపర్యంగా వచ్చు జబ్బులు 2.వ్యాయామం లేకపోవడం 3.ప్రతిరోజు యాంత్రికజీవనం గడుపుట 4.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుట మరియు వినియోగించుట 5.ఆకుకూరలు, కాయగూరలు తక్కువ తినటం 6.జంక్ ఫుడ్స్ వినియోగం ఎక్కువగా ఉండుట 7.తీవ్ర ఒత్తిడి, ఆలోచనలు 8.సంపాదన మీద అత్యాశ 9.వాహనాలు, సెల్ఫోన్ల వినియోగం పెరుగుట 10.నీటికొరత వల్ల,కరువు వల్ల వ్యవసాయ పనులు లేక పట్టణాలకు. వలస వెళ్లడం11.మద్యపానం, ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వాడకం.నేడు ప్రపంచ దేశాల్లో కెల్లా మన దేశంలో నే ఈ అసంక్రమిత వ్యాధుల సమస్య ఎక్కువగా ఉంది.

# కస్తూర రాజు గారి పల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొన్న టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 20 తరణం విలేఖరిమండలంలో కస్తూరి రాజు గారి పల్లెలో మంగళహారతులు పూలదండలతో ఘనస్వాగతాలు పలుకుతున్న మహిళలుమండుటెండలును సైతం లెక్కచేయకుండా మండిపల్లి వెంట నడుస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు, ప్రజలుభారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులురాయచోటి నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం ప్రజల సంక్షేమమే నా ధ్యేయం. మండిపల్లిగత ఐదు సంవత్సరాలుగా కార్యకర్తలు ఎన్నో కష్టాలు ఓర్చుకుని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసిన వారికి అభినందనలు ఏ ప్రాంతానికి వెళ్లిన భూములు లాక్కున్నారనీ, ప్రభుత్వ ఇల్లు, పెన్షన్ రాలేదని ఉద్యోగాలు తీసేసారని, పోలీసులు అక్రమ కేసులు పెట్టారని సమస్యలు వస్తున్నాయి.మన ప్రభుత్వ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని , వెలుగు నింపారని ప్రజలు ఎక్కడ చెప్పడం లేదన్నారు.రాయచోటి నియోజకవర్గంలోని లక్కిరెడ్డిపల్లి మండలం, కస్తూరా రాజు గారి పల్లి కస్పా,గుర్రప్పగారి పల్లెలో,ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కస్తూరి రాజు గారి పల్లె నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. ఆడపడుచులు కర్పూర హారుతులతో నీరాజనం పలికారు.గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని రాయచోటి నియోజకవర్గప్రజా,సంక్షేమాభివృద్ధికి పాటు పడతానని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అయిన తనను రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుకు ఓటు వేసి ఆదరించాల్సిందిగా కోరారు.ఈ ఎన్నికల ప్రచారంలో మండల నాయకుడు,గ్రామ ముఖ్య నాయకులు,టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రాజంపేట అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి

## యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట/ నందలూరు.ఏప్రిల్ 20(తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థులు అయినటువంటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించుకోవాలని జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు.శనివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం నాగిరెడ్డి పల్లెలో జనసేన ,బిజెపి, టిడిపి కూటమి బలపరిచిన రాజంపేట పార్లమెంటు మరియు అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు గారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు పంచుతూ, ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వస్తే అభివృద్ధి ఎలా చెందుతుందో ప్రజలకు వివరించడం జరిగిందని శ్రీనివాసరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ని అత్యధిక మెజారిటీతో గెలిపించి , ప్రస్తుతం ఉన్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచ్చారు.సీనియర్ మైనారిటీ నాయకులు కమాల్ బాషా ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లి ఛీతల పానీయం పుచ్చుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ టి సి చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత,మాజీ అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ యెద్దల సాగర్, జయచంద్రా రెడ్డి, సర్పంచ్ రాము, తోట శివశంకర్, శివారెడ్డి, సునీత వర్మ, నాగేశ్వరరావు, నరేంద్రరాజు, మురళి, ఆదినారాయణ,ఆకుల చలపతి, గురివిగారి వాసు, ప్రశాంత్ భారతాల, ప్రశాంత్ తిప్పాయపల్లె, సునీల్, వంశీ,నాని, కార్తిక్, జాని, వినయ్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# 40 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

రాజంపేట.ఏప్రిల్. 20 (తరణం ప్రతినిధి)రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ తంబళ్ళ వేణుగోపాల్ రెడ్డి, రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పోలి మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోలి గ్రామ పంచాయతీ శేషన్నగారిపల్లి గ్రామం నుంచి పోలి మాజీ ఉపసర్పంచ్ లింగుట్ల ప్రసాద్ నాయుడు వర్గం దాదాపు 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీనీ వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమరనాథ రెడ్డి సమక్షంలో చేరారు. వారిని సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించి కండువాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలే అందరిని ఆకర్షితులను చేయడం జరుగు తుందన్నారు. రాజంపేట నియోజకవర్గ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చొప్ప యల్లారెడ్డి, రాజంపేట మండలం రూరల్ పార్టీ కన్వీనర్ బొల్లినేని రామ మోహన్ నాయుడు,జిల్లా అధికారి ప్రతినిధి పాపినేని విశ్వనాథ్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ కార్య దర్శి సుబ్బరాజు,పార్టీ నాయకుడు అరిగెల సౌమిత్రి,నాగేశ్వర్ నాయుడు,సురేంద్ర,సుమన్, శేషన్న గారి పల్లి గ్రామస్తులు సుబ్బయ్య, నరసింహులు,



పెంచలయ్య నాగయ్య, వెంకటరత్న,, గంప సుబ్బరాజు, పెంచలయ్య, మల్లి రామచంద్ర, పోలి మహేష్ తదితరున్నారు.

# వైసిపికి వ్యాపారస్తులు ఎవరు కూడా ఓటు వెయ్యకూడదని తీర్మానం

## -వ్యాపారస్తులో తెలుగుదేశం పార్టీకి అపూర్వ స్పంధన
## -జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెన్నం శెట్టి,మురళీకృష్ణ





కడప ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)కడప నగరంలో ఆర్కె స్ట్రీట్, శ్రీరాములు బజార్ లోని వనిత మ్యాచింగ్ సెంటర్ బాబు ఆధ్వర్యంలో కడప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాధవి రెడ్డి ని పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ని హరిప్రసాద్ ని గోవర్ధన్ రెడ్డి ని జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెన్నం శెట్టి,మురళీకృష్ణ, నగర అధ్యక్షులు శ్రీరాములు ఆధ్వర్యంలో రామాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెన్నం శెట్టి మురళీకృష్ణ మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో బోర్డుకు పన్ను ట్రేడ్ లైసెన్స్, చెత్త పన్నుతో పాటు అనేక విధాలుగా వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టి,వాలంటీర్లు రౌడీయిజంగా పన్నులు వసూలు చేశారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి , మేయర్ దృష్టికి తీసుకెళ్లిన న్యాయం జరగలేదని అన్నారు . మున్సిపల్ పన్నులు ప్రతి రూమ్ కు సంవత్సరానికి 15 శాతం పెంచారని అందుచేతనే వైసిపికి వ్యాపారస్తులు ఎవరు కూడా ఓటు వెయ్యకూడదని తీర్మానం చేశారు.ఆర్కేఎం స్ట్రీట్ బికేఎం స్ట్రీట్ లలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించామని వ్యాపారస్తులో తెలుగుదేశం పార్టీకి అపూర్వ స్పంధన వచ్చిందని చెన్నంశెట్టి మురళీకృష్ణ అన్నారు. క్లాత్ మర్చంట్ సభ్యులందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని మాధవరెడ్డిని గెలిపించాలని కోరారు.

# గురప్ప గారి పల్లెలో ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

అన్నమయ్య ఏప్రిల్ 20( తరణం బ్యూరో)టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారి పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలం గుర్రప్పగారిపల్లి గ్రామ పంచాయితీలోని చిన్న గంగమ్మ తల్లి ఆలయం వద్ద శనివారం టిడిపి సీనియర్ నాయకులు అమరేశ్వర రాజు సహకారంతో తెలుగు యువత ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసారు. నారా చంద్రబాబునాయుడు గారితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోవాలన్న సంకల్పంతో ప్రతి ఒక్క యువత రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కేశవరాజు, రామకృష్ణమరాజు,జయచంద్ర రాజు,వాసుదేవరాజు, వెంకటేష్, వెంకటరమణ, పెద్ద నరసింహులు,నాగప్పనాయుడు, సుబ్బరామ .వీరబల్లి మండల్ యూత్ : సాయిరాజు, చంద్రశేఖర్, పవన్, నాని, రమణ, వినయ్, మంజు, మహేష్, హరితేజ, కిరణ్, శశాంక్ రాయల్, ప్రదీప్ రెడ్డి, శ్రీనివాసులు, నాగప్రసాద్,నరసింహులు,సూరి , అనిల్, గౌనిపల్లి కార్తీక్,సాయి



అంతటి,మోహన, గోపాల్, చంద్రశేఖరా, మనోహర, కిషోర్, సాయి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విజన్ వున్న నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.

## ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా.

మదనపల్లి ఏప్రిల్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విజన్ వున్న నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని ఉమ్మడి పార్టీ ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా అన్నారు. శనివారం స్థానిక అభ్యర్థి నివాసం వద్ద పార్టీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎపి రాజధాని నిర్మాణం, పోలవరంపూర్తి చేయడం చంద్రబాబు కే సాధ్యమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామి గా ఉండాలంటే మరియు అప్పుల నుంచి గెట్టకాలన్న చంద్రబాబు నాయుడు పాలన తోనే అది జరుగుతుందన్నారు. త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఎన్డిఏ ప్రభుత్వం అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ అధికారం చేపట్టనున్నదని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దింతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పరిశ్రమలు తీసుకు రావడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరుగు తుందన్నారు. మదనపల్లె నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి సేవలందిస్తామన్నారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే మదనపల్లి కేంద్రంగా జిల్లా చేస్తామని చెప్పారు.కావున సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై తనకు, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి పువ్వు





గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఎస్ ఎం రఫీ , కొడవలి శివ ప్రసాద్, రాధ, రామకృష్ణ, సిద్దప్ప, యర్ర బల్లి వెంకట రమణ రెడ్డి, డాన్స్ రెడ్డెన్న, నాగూర్ వలి, నీలకంఠ, మల్లికార్జున నాయుడు, ఇంతియాజ్, నవీన్ చౌదరి,షంషీర్, బాబు నాయుడు తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి లో 6 వ వార్డులో మండిపల్లి రాముడు సతీమణి మండిపల్లి హరితమ్మ ఇంటింటి ప్రచారం .

## గెలుపే లక్ష్యంగా ప్రచారం కొనసాగిస్తున్న యువ నాయకుడు రాహుల్ రెడ్డి ఘనస్వాగతం పలుకుతున్న వార్డు నాయకులు ప్రజలు



అన్నమయ్య ఏప్రిల్ 20( తరణం బ్యూరో)రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ప్రచారంలో భాగంగా వార్డు నాయకులు,కార్యకర్తలతో కలిసి 6వ వార్డులో రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ,సోదరుడు మండిపల్లి రాహుల్ రెడ్డి , సోదరి శ్రీలతమ్మ , సోదరి విద్యా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచుతూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి మండిపల్లి కుటుంబ సభ్యులు కండువా కప్పి సాధరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.వారు మాట్లాడుతూ రాయచోటి అన్ని విధాలుగా అభివృద్ధి దశలో ముందుకు వెళ్లాలంటే సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, మైనారిటీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం కూటమి కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబునా యుడు జన్మదిన వేడుకలు

## జనసేన పార్టీ పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజుగారు



రాజంపేట/ నందలూరు. ఏప్రిల్. 20 (తరణం ప్రతినిధి)ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె లో తెలుగుదేశం పార్టీ బి.సి.సెల్ రాష్ట్ర కార్యదర్శి ,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు హాజరై మారమ్మగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూసంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత, స్వర్ణాంధ్ర సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాడపూరి హేమలత,మైనారిటీ నాయకులు అమీర్, మాజీ అగ్రికల్చరల్ మార్కెట్ చైర్మన్ యెద్దల సాగర్, జయచంద్రా రెడ్డి, సర్పంచ్ రాము, తోట శివశంకర్, శివారెడ్డి, సునీత వర్మ, నాగేశ్వరరావు, నరేంద్రరాజు, మురళి, ఆదినారాయణ,ఆకుల చలపతి, గురివిగారి వాసు, ప్రశాంత్ భారతాల, ప్రశాంత్ తిప్పాయపల్లె, సునీల్, వంశీ,నాని, కార్తిక్, జాని, వినయ్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు -ముగింపు



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 20 తరణం విలేఖరి మండలంలో అగ్నిమాపక కేంద్రం నందు లక్కిరెడ్డిపల్లి నలంద స్కూల్ విద్యార్థులు ను పిలిపించి కరపత్రాలు పంచి అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఈ వారం రోజులు జరిగిన కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ అగ్ని మాపక పరికరాలను అగ్ని ప్రమాదాలపై పై ఏ విధంగా ఉపయోగిస్తారో వారికి వివరించడం జరిగింది. అగ్నిమాపక పరికరాలు పనితీరు వాటి ఉపయోగం విద్యార్థులకు తెలియజేయడం జరిగింది . వేసవి కాలం నందు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది . ఇంచార్జ్ బి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

21.04_Thur-Tharanam 1-8.qxd 4/20/2024 8:28 PM Page 4



## వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు దిండ్లు , బెడ్ షీట్ల వితరణ.




మదనపల్లి ఏప్రిల్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం కోళ్ళ బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలోని వృద్ధాశ్రమం నందు, ది మాన్ కైండ్ ఫార్మా రీజనల్ మేనేజర్ కే. రమేష్ బాబు , డిస్ట్రిక్ట్ మేనేజర్ షేక్ గౌస్ ఆజమ్ , మెడికల్ రెప్రజెంటేటివ్ కే. మహమ్మద్ మరియు మదనపల్లెలోని మోడ్రన్ ఎమర్జెన్సీ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్. షేక్ రెడ్డి బాషా లు వెలుగు ప్రత్యేక పాఠశాల కు హాజరయ్యారు. వారిని వెలుగు సిబ్బంది, వృద్ధులు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ది మాన్ కైండ్ ఫార్మా దిండ్లు, బెడ్ షీట్లు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ ఫండ్ ద్వారా వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కార్డియాలజిస్ట్ డాక్టర్. షేక్ రెడ్డి బాషా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ రెడ్డి బాషా మాట్లాడుతూ వృద్ధులకు నిరంతరం నిస్వార్థ సేవలను అందిస్తున్న వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మీ ని ఎంతో అభినందించారు. ఎలాంటి అత్యవసరమైన పరిస్థితులలోనైనా తన వంతు బాధ్యతని నిర్వర్తిస్తానని తెలిపారు. రమేష్ బాబు మాట్లాడుతూ వృద్ధుల కోసం సమయాన్ని కేటాయించి నందుకు కార్డియాలజిస్ట్ డాక్టర్. షేక్ రెడ్డి బాషా కి కృతజ్ఞతలు తెలిపారు. వెలుగు సిబ్బంది అందరూ కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన దాతలను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ లీనా కుమారి, సోషల్ వర్కర్ యం. గీత, సిబ్బంది మరియు వృద్ధులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు



సిద్దవటం ఏప్రిల్ 20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్,రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆకేపాటి ఎస్టేట్లో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సిద్దవటం మండలం కు చెందిన వైసిపి నాయకులు కనపర్తి సుబ్బారెడ్డి మేరువ ఈశ్వరయ్య, మేరువ బాలాజీ లు అమర్నాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పూలబుకే ఇచ్చి శాలువతో సత్కరించారు

## అగ్ని ప్రమాదాల్లో అవగాహన కార్యక్రమం..



కమలాపురం, ఏప్రిల్ 20(తరణం విలేఖరి)అగ్నిమాపక వారోత్సవాలోని భాగంగా చివరి రోజు శనివారం రోజున అగ్ని మాపక అధికారి పి శివ శంకర్ రెడ్డి.మరియు సిబ్బంది కమలాపురం అగ్నిమాపక కేంద్రం నుండి చిలంకురు లోని ఇండియన్ సిమెంట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ చేరుకొని అక్కడి అధికారులకు, సిబ్బంది కి మరియు సెక్యూరిటీ సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహనా కల్పించి ఒక వేళా ప్రమాదం జరిగితే ఎలా ఎదురుకోవాలో వారికీ తెలియ చేసి మరియు పై అంతస్తులో చిక్కున్నవారిని ఎలా ఎలా కాపాడాలో వారికి డెమో చూపించి వారితో చేయంచడమైనది మరియు సిబ్బంది కి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి మరియు ఫ్యాక్టరీ లోని అగ్ని మాపక పరికరాల వివరాలను సేకరించి వాటిని ఎలా వాడాలోతెలియచేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్లాంట్ హెడ్ పి. సుబ్రహ్మణ్యం , జి జె. మోసెస్ , ప్రకాష్ మరియు లోహనాథం పాల్గొన్నారు మరియు అగ్ని మాపక వారోత్సవాల గురించి తెలియచేసి ప్రమాదం సంభవిస్తే వెంటనే స్టేషన్ కు ఫోన్ చేయాలనీ ఫోన్ నంబర్స్ మరియు 101 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి విషయంతెలియ తెలియజేయాలని అన్నారు.

# టిడిపి కి బై బై..జగన్ కే జై జై

### సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో జగన్ కే జై కొట్టిన మొత్తం ఎస్ సి కాలని రవీంద్రనాథ్ రెడ్డికి హ్యాట్రిక్ విజయం తథ్యం.





కమలాపురం, ఏప్రిల్.20(తరణం విలేకరి)వీరపనాయుని పల్లె మండలం అనిమెల తూర్పు దళిత కాలని మొత్తం వైసీపీ నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యం లో తెలుగు దేశం పార్టీ కి బై బై చెప్పి జగన్ కే జై కొట్టారు. అనిమెల తూర్పు దళిత కాలని లో టీడీపి కి మంచి పట్టు ఉండేది. సాయినాథ్ శర్మ వైసీపీ లోకి రాగానే కాలని లోని సాయినాథ్ శర్మ అభిమానులు ఆత్మీయులు అందరూ తెలుగు దేశం పార్టీ వదిలి శుక్రవారం సాయంత్రం., కమలాపురం నియోజక వర్గ ప్రజా సేవకుడు వైసీపీ నాయకుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆద్వర్యంలో మండల వైసీపీ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి గ్రామ వైసీపీ నాయకులు సర్పంచ్ నరేష్ సంగమేశ్వర ఆలయ చైర్మన్ శివ ఆంజనేయ రెడ్డి డీలర్ శ్రీనివాసుల రెడ్డి హరి తదితరుల సమక్షంలో వైసీపీ కి మద్ధతు పలకడంతో కాలనీ మొత్తం వైసీపీ మయం కాగా తెలుగు దేశం పార్టీ కాలనీ లో పూర్తి పట్టు కోల్పోయింది. కాలనీ లో తెలుగుదేశం నాయకుడుగా ఉండిన డీలర్ రామయ్య యువ నాయకుడు సుదర్శన్ శివ నాగరాజ తదితరుల ఆధ్వర్యంలో టిడిపి పార్టీ వీడి వైసీపీ కండువా వేసుకొని జగన్ కి జై కొట్టారు. సాయినాథ్ శర్మ గ్రామం లోకి రాగానే గ్రామస్థులు ఈలలు కేకలు వేస్తూ పూలవర్షం కురిపిస్తూ మహిళల కోలాట నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ తప్పెట్లతో డ్రమ్ములు వాయిస్తూ అనందంగా సంతోషంగా ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరిని సాయినాథ్ శర్మ పేరుపేరునా ఆప్యాయతగా పలకరించిన తీరుకు కాలనీవాసులందరూ ఆయన అభిమానులు గా మారిపోయారు. ఈ సందర్భంగా కాలని వాసులను ఉద్దేశించి సాయినాథ్ శర్మ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనతో పాటు పార్టీ మారిన అభిమానులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనను నమ్మినవారికి కష్టం వచ్చిన నష్టం వచ్చిన ఆదుకుంటామన్నారు. కమలాపురం నియోజకవర్గం శాంతియుతంగా ప్రజలు జీవనం కొనసాగించాలంటే రవీంద్రనాథ్ రెడ్డిని శాసనసభ్యుడుగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూడవసారి ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డి హాట్రిక్ సాధించడం తథ్య మన్నారు.అలాగె పార్లమెంటుకు పోటీ చేసిన అవినాష్ రెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వడానికి ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో రామయ్య లక్ష్మయ్య,ఓబులేసు, సుదర్శన్, శివ గంగరాజు, ఓబులేసు, మధు అయ్యవారు, భద్రయ్య, గంగాధర్, రెడ్డయ్య, ప్రతాప్, నాగేంద్ర, జనార్ధన్, చిన్న ఓబులేసు, పెద్ద ఓబులేసు, జగదీశ్వర్, గంగాధర్, లక్ష్మయ్య , కరుణాకర్, బాబు, రామయ్య, నరసింహులు, ఆంజనేయులు, పెద్దబాబు, చెన్నయ్య బారి సంఖ్యలో మహిళలు తదితరులను పార్టీలోకి కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం వైసీపీ పార్టీలోకి మారిన నాయకులు మాట్లాడుతూ సాయినాథ్ శర్మ అభిమానులుగా ఆయన పార్టీ మారడంతో మేము ఆయన వెంటే నడిచామన్నారు. తమకు నమ్మకం భరోసా ఇచ్చే నాయకుడిగా తమ హృదయాలలో సాయినాథ్ శర్మ నిలిచాడన్నారు. అలాగే%శ్రీ% ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థుల విజయానికి శాయా శక్తుల శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు

# అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతా..

### మహిళలు మధ్య జన్మదిన జరుపుకోవడం నా పూర్వజన్మ సుకృతం.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.






నెల్లూరు ఏప్రిల్ 20(తరణం బ్యూరో )అదికారంలోకి రాగానే రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని నా జన్మదినం సందర్భంగా మీ అందరికి హామీ ఇస్తున్నానని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని సీ.ఆర్ రెడ్డి కల్యాణ మండపంలో ప్రజాగళంలో భాగంగా ఆడబిడ్డలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.చంద్రబాబు జన్మదినం సందర్భంగా మహిళల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు.గూడూరు పట్టణంలోని సాయినగర్ లో ఏర్పాటై ఉన్న కల్యాణ మండపంలో శనివారం టిడిపి అద్వర్యంలో ప్రజాగళంలో భాగంగా ఆడబిడ్డలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి టిడిపి అధినేత చంద్రబాబు హాజరయ్యారు.జన్మదినం సందర్భంగా గూడూరుకు వచ్చిన చంద్రబాబు చేత పార్టీ నాయకులు కేక్ కట్ చేయించారు.మహిళల సమక్షంలో చంద్రబాబు తన 74వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...త్వరలో జరగబోవు ఎన్నికల్లో బీజేపీ ఎంపి అభ్యర్ధి వరప్రసాద్ రావు,టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి పాశిం సునీల్ కుమార్ ను గెలిపించాలని కోరారు.ఆడబిడ్డల ఉత్సాహం చూస్తున్నామని,వారి మద్య జన్మదినం జరుపుకోవడం నా పూర్వజన్మ సుక్రుతంగా భావిస్తున్నానని తెలిపారు.గూడూరు ప్రాంతంలో ఇసుక దోపిడీ జరుగుతోందన్నారు.వైకాపా ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం రాలేదని,మా ప్రభుత్వం వస్తే యువతకు ఉద్యోగాలిస్తామని పేర్కొన్నారు.అధికారంలోకి రాగానే గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు.ఆడబిడ్డలు ప్రపంచాన్ని శాసించాలన్నారు.దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని,ఆయన ఒక్కడే బాగుపడ్డాడని తెలిపారు.ఇసుక,మద్యం దోపిడీ చేశారని విమర్శించారు.ప్రతి మహిళ ఆర్ధకంగా ఎదగడమే లక్ష్యమని,పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని నా జన్మదినం సందర్భంగా అందరికీ హామీ ఇస్తున్నానని చంద్రబాబు స్పష్టం చేశారు.టిడిపి అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు వివరించారు.ఇంకా ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్ధులు వరప్రసాద్ రావు,పాశిం సునీల్ కుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేట ఎమ్మెల్యే అభ్యర్ధి నెలవల విజయశ్రీ,పార్టీ నాయకులు పనబాక క్రిష్ణయ్య,సంధ్యా రాణి, గంగాప్రసాద్, నానాజీ,శీలం కిరణ్ కుమార్,బిల్లు చెంచురామయ్య,పిల్లెల శ్రీనివాసులు,నెలవల సుబ్రమణ్యం,నరసింహ యాదవ్,నియోజక వర్గ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ ప్రభంజనంలో కూటమి కూలి పోతుంది..

### మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలు దేశాయ్ తిప్పారెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి.

మదనపల్లె ఏప్రిల్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఏపీలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమని,ఆ గాలికి కూటమి కుదేలవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం 7వ వార్డులో కౌన్సిలర్ లతా సుధాకర్ ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సతీమణి తస్నీమ్, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, రేణుకమ్మ, కొండుపల్లి ప్రసాద్ బాబు, రహీం, యువనాయకులు సాయి శేఖర్ రెడ్డి, పవన్ తేజ, ఆర్టీఐ నూర్, మరాఠ సంఘం నాయకులు శ్రీనివాసరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. సీఎం జగన్ ను ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేక చంద్రబాబు నాయుడు జనసేన, బీజేపీతో జతకట్టాడని, ఎక్కడ ఏ అభ్యర్థిని నిలపాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఏద్దేవా చేశారు. దీనిని దృష్టిలో

ఉంచుకొని ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు. అనంతరం వార్డు కౌన్సిలర్ లతా సుధాకర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలే వైఎస్సార్సీపీకి గెలుపునకు సోపానాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు యధావిధిగా అందాలంటే మరోసారి వైఎస్ఆర్సిపిని ఆదరించాలని, ఎంపీ గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ల ను అఖండ మెజారిటీతో గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



21.04_Thur-Tharanam 1-8.qxd 4/20/2024 8:28 PM Page 5



# అల్విన్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ తో కలిసి ప్రారంభించిన..కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, డివిజన్ ఇంచార్జి నల్ల సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి అని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మెజారిటీ వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జగదీష్ గౌడ్, నరేందర్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, మైనారిటీ మహిళ అధ్యక్షురాలు షేక్ బీబీ, శ్యామల, నికత్, పాతీమా, తో పాటు ఏబది మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ కండువా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్వారీ శశిధర్, రెహమాన్, నవీన్ రెడ్డి, శివ, రూబెన్, లింగం, ఇస్మాయిల్, రాజా, ఓర్సు రవి, సంగమేష్, రవి, వాసు, మజార్, దినేష్, లోకేష, సాయిరాం, బాలు, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ ఖలీల్, అనిల్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్రీదేవి, శిరీష సత్తూర్, మన్నెమ్మ, వసంత, సుజాత, లీల, జబీన్, సుల్తానా, అనిత, లహరి, రమాదేవి, మేరీ, దుర్గ, సౌందర్య, బిబి, ప్రవీణ, దేవి, అన్నపూర్ణ, పూర్ణ,







శ్యామల, లలిత, కుమారి, నిర్మలమ్మ, స్వరూప, లక్ష్మి, కృష్ణవేణి, అనురాధ, రాజ్యలక్ష్మి, ఆకుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ప్రజా గొంతుక ఎంసీపీఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ ఎంపీగా నామినేషన్ దాఖల్

## పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించండి ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న, ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక చేవెళ్ల పార్లమెంటు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ ఎఫ్ బలపరిచిన ఎంసిపిఐ (యు) అభ్యర్థి వనం సుధాకర్ ను గెలిపించాలని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఆర్ఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కామ్రేడ్ వనం సుధాకర్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నత వర్గాలకు దోసి పెడుతూ అంబానీ ఆదానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారని ఆయన అన్నారు. మతం పేరా దేవుళ్ళ పేరా విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు మేల్కొలుపు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ స్థానంలో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతా ఉంటే నల్ల చట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడని దానికి రైతాంగం వేలాది మంది దేశ నడిబొడ్డులో పదమూడు నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగివచ్చి ముక్కు చెంపలు వేసుకుని మోడీ దిగివచ్చి నల్ల చట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కి తీసుకున్నాడని ఆయన గుర్తు చేశారు, నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు.





ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న కామ్రేడ్ వనం సుధాకర్ ను రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) అభ్యర్థి వనం సుధాకర్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ , వికారాబాద్ జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ, పల్లె మురళి, ఎ పుష్ప, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, వికారాబాద్ జిల్లా నాయకులు పి శేఖర్, సంగమ్మ, కిష్టయ్య, అనంతమ్మ, బివైకేఎస్ రాష్ట్ర నాయకులు కందెల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు హరీష్ గౌడ్, యార్లగడ్డ రాంబాబు, డి లక్ష్మి, బి.విమల, గూడ లావణ్య, బుసాని రవి, నాగభూషణం, ఎండీ సుల్తాన్ బేగం, అమీనా బేగం, రజియా బేగం, కీర్తి, జయ లక్ష్మి, శ్రీలత, రాజు, రాధ, వెంకటమ్మ రాములమ్మ, స్టాలిన్ సాగర్ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా బజరంగ్ దళ్ విజయయాత్ర

ఖానాపూర్ ఏప్రిల్ 20(తరణం బ్యూరో) శ్రీ వీర హనుమాన్ జయంతి సందర్భంగా బజరంగ్ దళ్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శనివారం భారీ ర్యాలీ విజయ యాత్ర నిర్వహించారు ఖానాపూర్ పట్టణ జంగల్ హనుమాన్ మందిరం ముందర ప్రారంభించి శ్రీరాం నగర్ లోని రామాలయం వరకు శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర కాశవేని ప్రణయ్ బజరంగ్ దల్ విద్యార్థి ప్రముక్ ఖానాపూర్ అధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు, భజరంగ్ దళ్ కార్యకర్తలు హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ పార్టీ కార్యకర్తలతో తో ఇతర పార్టీల కలిసి ర్యాలీ నిర్వహిరుఎన్టీఆర్ చౌక్ లో లో కాషాయ జండా ఆవిష్కరించారు రామనామ స్మరణ జైశ్రీరామ్ వందేమాతరం నినాదాలతో పురాతన ఆలయం శ్రీరామ్ నగర్ శ్రీ రామచంద్ర ఆలయానికి చేరుకుందిఇకార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంత్ర రాజం సురేష్, అల్లాడి వెంకటేశ్వర్లు, తౌకల బుచ్చాన్న బి ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియెజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్, బీజేపీ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూరసత్యం వైస్ చైర్మన్ సంతోష్ మాజీ సర్పంచు ఆకుల శ్రీని వాస్, దోనికేని దయానంద్ నిమ్మల రమేష్ తోట





సత్యం జోగు రాజేశ్వర్ పడల ప్రభాకర్, గురుస్వామి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు ఖానాపూర్ సిఐ సైద రావు పర్యవేక్షణలో ఎస్ ఐ లింబాద్రి సిబ్బంది ఉన్నారు

# గోధా వారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న..భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ లో గోధా చంద్రకళ యాదవ్, గోధా నరేందర్ యాదవ్ ల ప్రథమ కుమారుడు చిరంజీవి గోధా చంద్రశేఖర్ యాదవ్ వివాహము, జెల్లా ప్రశాంతి యాదవ్ జెల్లా శ్యామ్ యాదవ్ ల ప్రథమ కుమార్తె జెల్లా రుచిక యాదవ్ తో ఘనంగా వివాహం జరిగింది. రాజేంద్రనగర్ కొత్వాల్ గూడ ఆనంద కన్వెన్షన్ లో కొత్త దంపతులు గోధా చంద్రశేఖర్ యాదవ్ గోధా రుచిక యాదవ్ ల రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..దంపతులిద్దరూ కలకాలం కలిసి మెలిసి చిలక గోరింకల్లా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, కష్టసుఖాల్లో ఒకరు ఒకరు తోడుగా ఉంటూ నీడగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మిట్ట కంకల్ గ్రామ సర్పంచ్ మొర్రి శ్యాం కుమార్, భేరి రఘురాములు యాదవ్, భేరీ యశ్వంత్ యాదవ్, గంగాల మల్లేష్ యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, పాములేటి యాదవ్, గోదా వారి కుటుంబ





సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## రఘునాథ్ యాదవ్







శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి)శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు జి రాజేష్ యాదవ్ సోదరుని వివాహ మహోత్సవం లో, కొండాపూర్ డివిజన్, శ్రీరామ్ నగర్ నాయకులు రవి సోదరి వివాహ మహోత్సవంలో, గండిపేట్ ఖానాపూర్ దగ్గర్ లో స్మోక్ట్ ఇంజన్స్ నూతన వ్యాపార కార్యాలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆఫీస్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ పలు వివాహ మహోత్సవలల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూతన స్మోక్ట్ ఇంజన్స్ వ్యాపారం మంచి లాభాలు తేవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారత్ యాదవ్, కుమార్ సాగర్, వెంకటేష్ రెడ్డి, కిరణ్ రెడ్డి, ఉదయ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మ చంద్రమౌళికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..బేరి రామచందర్ యాదవ్





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్ తమ్మ చంద్రమౌళి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..తమ్మ చంద్రమౌళి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎప్పుడూ ఆనందంగా జీవించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బి.కృష్ణ, బీసీ ఐక్యవేదిక శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక నాయకులు పట్లూరి కృష్ణమోహన్, మేడ్చల్ మల్కాజిగిరి మేదరి సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం, నోముల ప్రవీణ్ కుమార్, యువ నాయకుడు కొంటు సుమన్, చైర్మన్ ఇస్మాయిల్, చేతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెల్లపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డిల నూతన గృహ ప్రవేశంలోపాల్గొన్న..చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జర్నలిస్ట్ బి.కృష్ణ



పఠాన్ చేరు, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లపూర్ లో గల ఆదిత్య ఈడెన్ వుడ్స్ తెల్లపూర్ విల్లా నెంబర్ 04 తెల్లవారు జామున 4.00 గంటల సమయంలో తెల్లపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డిల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న పఠాన్ చేరు నియోజకవర్గస్టాఫ్ రిపోర్టర్ బి.కృష్ణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మల్లెపల్లి సోమిరెడ్డి దంపతులకు నూతన గృహ ప్రవేశం శుభాకాంక్షలు తెలియజేసి, మిమ్మల్ని ఆ సత్యనారాయణ స్వామి ఎల్లవేళలా కాపాడాలని మీరు ఇదేవిధంగా దిన దినాభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని కోరారు. ఈ పూజా కార్యక్రమంలో తెల్లపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి, అమీన్ పూర్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జంగారెడ్డి, మైనారటీ నాయకులు, ఎమ్ఐజి విశ్రాంత ఉద్యోగులు, కాలనీ వాసులు, ప్రముఖ రాజకీయ నాయకులు, తెల్లపూర్ మున్సిపల్ వాసులు, బిల్డర్లు, మల్లెపలి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయో భిలాషులు, పాల్గొని మల్లెపల్లి కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, ఏప్రిల్ 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ముత్తంగి రింగురోడ్డు వద్ద భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కేంద్ర కెమికల్, ఫర్టిలైజర్స్ మంత్రి భగవంతు క్యూబా మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువతో పూల బుకే తో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సంగారెడ్డి జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గంలను గెలిపించాలని కోరుతూ ఆమే ని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ అంజిరెడ్డి, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, సాయి కృష్ణ, మల్లేష్, వీరేష్ చందు శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేస్తూన్న హెూమ్ గార్డు పై కేసు నమోదు



నిర్మల్ ఏప్రిల్ 20(తరణం బ్యూరో) మోసం చేస్తున్న హెూంగార్డు నిర్మల్ కు చెందినషమీ ఉల్లాఖాన్ఏషకీల్ హెూమ్ గార్డ్ కొన్ని రోజుల క్రితం నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తు ఉండేవాడు. ఆ సమయం లో పట్టణం లో ని పలువురి తో పరిచయాలు పెంచుకుని తక్కువ ధరకు భవన నిర్మాణానికి సంబంధించిన సామగ్రి అయిన సిమెంట్, ఇసుక, ఇటుక, స్టీల్ ఇతర సామానులు ఇప్పిస్తానని నమ్మించి నిర్మల్ పట్టణానికి చెందిన పలువురు వద్దనుండి పలు మార్లు ఫోన్ పే మరియు నగదు రూపం లో కొన్ని లక్షల రూపాయలు తీసుకుని సిమెంట్ , ఇటుక, ఇసుక, ఇనుము రాడ్లు ఇస్తానని ఒప్పుకున్న సామాగ్రి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతూన్నాడు. అడిగితే మీరు ఏమైనా చేసుకోండి అని బెదిరింపులకు పాల్పడినాడు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. కావున బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చెస్తున్నాము ఇట్టి వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోనబడును అని పోలీసులు తెలిపారు.

# త్రిబుల్ ఐటీ విద్యార్థులకు మేమున్నామని భరోస




నిర్మల్ ఏప్రిల్ 20(తరణం బ్యూరో)నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా ఇన్చార్జి.ఐఐఐటి బాసర పూర్వ విద్యార్థి జ్యోతిమని ఎస్ ఐ ఐఐఐటీ బాసర కి వెళ్లి విద్యార్దులను బరోసా కల్పించారు ఇటీవల తరచూ బల్వన్ మరణాలు ఆత్మహత్యలు జరుగుతున్న పరిణామాల ఒత్తిడిని ఎలా అదికమించాలో క్షుణ్ణంగా వివరించారు ఒత్తిడిని అదికమించి చదువుకుని ఐఐఐటి లో గల అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని మంచి ఉద్యోగాలు సంపాదించాలని చెప్పారు. దేశంలో ఐఐఐటి లో చదివిన దేశ విదేశాల్లో మంచి అవకాశాలు వస్తాయని వివరించారు ఏదయినా కోల్పోయిన తిరిగి తెచ్చుకోవచ్చు కాని ప్రాణం పోతే తిరిగి తెచ్చుకోలేమనీ,మానసిక ఒత్తిడిని ఎలా అధిక మించాలో ఉదాహరణలతో వివరించారు. మీకు ఎల్లప్పుడూ మేము ఉన్నామని నిర్మల్ జిల్లా పోలీసు భరోసా సిబ్బంది భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా భరోసా ఇన్చార్జి ఎస్ ఐ జ్యోతిమని , సిబ్బంది జ్యోతి శిరీష తదితరులు విద్యార్దులు పాల్గొన్నారు.

# మాచుపల్లె లో టిడిపి ఇంటింటికీ ప్రచారం



సిద్దవటం ఏప్రిల్ 20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామ పంచాయతీ లో రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాచుపల్లి గ్రామ పంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మండలం లోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు మరియు తెలుగు దేశం అభిమానులు విరివిగా పాల్గొని తెలుగుదేశం పార్టీ ని గెలిపించ వలసినదిగా అభ్యర్థించారు కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ లోచేరికలు ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలి.

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ ఏప్రిల్ 20(తరణం బ్యూరో) ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో ఉట్నూర్ మండలంలోని ఐబీ, లక్కారాం, శాంతినగర్, బోయవాడ కాలనీలకు చెందిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణలు కండువా కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించడానికి అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు అచ్చ దేవానందం,మాజీ మండల అధ్యక్షుడు దూట రాజేశ్వర్,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ సలీం,టౌన్ ప్రెసిడెంట్ ఎండీ.ఇమ్రాన్,సీనియర్ నాయకులు అయ్యూబ్ ఖాన్, సయ్యద్ సీనియర్ జర్నలిస్ట్ కరీం నిసార్,మహబూద్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీ కోరుకుంటున్నారు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి

### ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి



కడపఏప్రిల్ 20(తరణం విలేకరి)రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపే ఉన్నారని తెలుగుదేశం ప్రభుత్వం రావాలని ప్రజలకు మేలు జరగాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డిలు పేర్కొ న్నారు. శనివారం 4వ డివిజన్ చిన్న చౌకులో బాబష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమము ఆంజనేయ గుడి నుండి ర్యాలీగా వెళ్లి ఆదిత్య కల్యాణ మండపం వెనుక బజారు ప్రజలు భారీగా టిడిపిలో చేరారు. ఆకేటి అమ ర్నాథ్ ఆధ్వర్యంలో పార్టీలోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోని చంద్రబాబు నాయు డు పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి నంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా భావించి నన్ను ఆదరించాలని ఆమె ప్రజలను కోరారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి ద్వారాప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఆర్థిక సహాయం, మహాశక్తితల్లికి వందనం ద్వారా సంవత్సరానికి రూ.15000లు, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు మహిళకు మూడు ఉ చిత సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి సంవత్సరము రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయం ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు కింద కుళాయి ద్వారా సరఫరా, 20 లక్షల మందికి ఉపాధి,నెలకు రూ.3000లు నిరుద్యోగ భృతి, బీసీల పురోగతికి పట్టం, రక్షణ చట్టం, పూర్ టు రిచ్ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసే విధంగా చంద్రబాబు ప్రణాళిక రూపకల్పన చేశారని ఆమె ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు ద్వారా ఏడాదికి రూ.1.22 లక్షలు అందుతాయని ఆమె ప్రజలకు వివరించారు. వైసీపీను నమ్మిప్రజలుంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గోవర్ధన్రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు హరిప్రసాద్, దుర్గాప్రసాద్, ఎంపీ అభ్యర్థిభూపేష్ రెడ్డి, నగర టిడిపి అధ్యక్షురాలు సునీత నగర కార్యదర్శి పార్వతి, ఒకటో డివిజన్ ఇన్చార్జి అంజి పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నవనీతకృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం



ఒంటిమిట్ట ఏప్రిల్ 20 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శనివారం ఉదయం నవనీతకృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం.

### గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి నేరుగా మురళీధర్



నెల్లూరు ఏప్రిల్ 20(తరణం బ్యూరో )ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి..అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు.గూడూరు రెండోపట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన గూడూరు నియోజక వర్గ ప్రవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో గూడూరు నియోజక వర్గ ప్రవేటు విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ ఆత్మీయ సమావేశానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరయ్యారు..మేరిగ మురళీధర్ తో పాటు పలువురు నాయకులను వివిధ ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు,ప్రిన్సిపాళ్ళు,తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు.మీ అందరినీ అడుగుతున్నా..ఒక్క అవకాశం కల్పించడం అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు.నా దగ్గర వేల కోట్లు లేవు..ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు.మీ అందరి ముందు ధైర్యంగా చెబుతున్నా..నేను అవినీతి పరుడిని,అవకాశ వాదిని కాదన్నారు.ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.సీఎం జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు యామిని,నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి,నాగులు,మహేంద్ర,సురేష్ రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు,ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి,బాలక్రిష్ణంరాజు,చంద్ర,దశరధరామి రెడ్డి,రూపవతి,నవకోటి తదితరులు పాల్గొన్నారు.

# అంజనీ సుతునిపై కోదండ రాముడు



ఒంటిమిట్ట ఏప్రిల్ 20 తరణం విలేఖరికడప జిల్లా ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజైన శనివారం సీతారామ లక్ష్మణ మూర్తులు అంజనీ సుతునిపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఆలయం వద్దకు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ ప్రాంగణం జైశ్రీరామ్ అంటూ నినాదాలతో మారు మోగినది . భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కులను తీర్చుకున్నారు. శనివారం స్వామి వారు ఉదయము మోహిని అలంకారంలోనూ, రాత్రి గరుడ సేవ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

## 34వ డివిజన్లో ఘనంగా కేక్ కటింగ్ చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు... దామచర్ల జనార్దన్ రావు



ఒంగోలు ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)ఒంగోలు నగరంలోని 34వ డివిజన్ నందు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు టీడీపీ, జనసేన , బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్ రావు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా 34వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అదృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని గౌరవ సభలో మళ్లీ ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత మన అందరం తీసుకొని పనిచేయాలని తెలుగుదేశం నాయకులకి , కార్యకర్తలకీ సూచించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమం లో యోగయ్య యాదవ్, డివిజన్ తెలుగుదేశం నాయకులు , కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# చంద్రబాబును కలిసి నిజాలు వెల్లడిస్తా

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు



రాజంపేట. ఏప్రిల్. 20 (తరణం ప్రతినిధి)మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నిజాలు వివరిస్తానని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చెంగల్ రాయుడు అన్నారు.రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ లో ఈశనివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధిష్టానం నుంచి నన్ను రమ్మని పిలుపు వచ్చిందని, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కలిసి ఇక్కడ నాకు, నాతోపాటు ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలకు జరిగిన అన్యాయాలను, పచ్చి నిజాలను ఆయనకు వివరిస్తానని చెప్పారు.ఇప్పటికైనా మీ మనసును మార్చుకొని నా సీటును నాకు ఇస్తే 50 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించుకుని వస్తానని బాబు తో చెబుతాను అన్నారు.అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన తరువాత ఆయన స్పందించిన తీరును, మాటలను బట్టి కూలనుకుశంగా త్వరలోనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి మీడియాతో పాటు ఇప్పటివరకు నా వెంటే ఉన్నటువంటి నా కేడర్ కు వెల్లడిస్తానని అన్నారు. అంతవరకు క్యాడర్ అంత ఓపిగ్గా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బత్యాల వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరపురాని మహనీయులు బిషప్ అరుళయ్య

## -బిషప్ అరుళయ్య 47వ అభిషేక వార్షికోత్సవం.
## -ప్రసాద్, శాంతి సేవా సొసైటీ.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -20-(తరణం విలేఖరి)-అరుళయ్య చేసినసేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని, భావితరాల వారికి ఆయన ఆదర్శమని, శాంతి సేవాసొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తెలిపారు.బిషప్ అరుళయ్య 47వ అభిషేక వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శాంతిసేవా సొసైటీ కార్యాలయంనందు సొసైటీ సభ్యులతోకలిసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకడప, చిత్తూరుజిల్లాలలో ఎనలేని సేవలుచేసిన అరుళయ్య చిరస్మనీయుడని అరుళయ్య బిషప్ పదవీకాలమంతా కడప, చిత్తూరుజిల్లాలోని 21 సంవత్సరాలపాటు సుదీర్ఘమైన సేవలు అందించారని ఈరోజు కతోలిక స్థలాలు, బడులు, విద్యార్థుల వసతి గృహాలు, చర్చిలు, ఇంకా వివిధరకాల భవనాలు అధికశాతం ఆయనకాలం నాటివేనని ప్రసాద్ గుర్తు చేశారు.ప్రస్తుత, భవిష్యత్తు తరాలవారికి అరుళయ్య ఎంతోస్ఫూర్తిదాయకమని, ప్రతిఒక్కరూ ఒక అరుళయ్యలా ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలలో తమదైన ముద్రను వేసుకోవాలని, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు, ప్రజలకు వారు అత్యున్నత స్థానాలకు చేరుటకు తనవంతు కృషిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, సాయి, పావని, స్రవంతి, అమృత, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో యువతకు పెద్దపీట...

## కాటిమాయకుంట హరిజనవాడలో 40 మంది యువకులు టి డి పి,జనసేనల నుంచి వైఎస్ఆర్ సిపి లో చేరిక... కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

అన్నమయ్య ఏప్రిల్ 20 (తరణం బ్యూరో) జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేశారనిఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారంరాయచోటి మండలం కాటిమాయకుంట హరిజనవాడలో 40 మందికి పైగా యువకులు టి డి పి, జనసేన పార్టీలను వీడి వైఎస్ఆర్ సిపి లో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రీకాంత్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూజగన్ పాలనలో పేదలకు, అన్ని వర్గాలకు మేలు జరిగిందన్న నమ్మకంతోనూ, రాయచోటి ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ఆలోచనలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు అధికమవుతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తామన్నారు. ముఖ్యంగా యువత అభివృద్ధికి జగన్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఏకకాలంలో 1.50 లక్షల మందికి సచివాలయాలలో శాశ్వత ఉద్యోగాలు,వైద్య ఆరోగ్య శాఖలో 50 వేలు ఉద్యోగాలను జగన్ ప్రభుత్వం నియామకాలు



చేపట్టిందన్నారు .పార్టీలో చేరిన వారిలో బుసపోగుల వెంకట రమణ,శివ,మనోహర్,గంపాల చింటు, మహేష్, రెడ్డెయ్య, హరిజన్, నాగేంద్ర,సాయి, రెడ్డిశేఖర్, పురుషోత్తం,అందాల శివ తదితరులు ఉన్నారు.కాటిమాయకుంట కస్పాలో మధు కుటుంబం వైఎస్ఆర్ సిపిలో చేరింది.

# ప్రజాసంక్షేమాన్ని కోరే పార్టీని ప్రజలే ఆదరిస్తారు

## అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్

ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి శ్రీమతి శివలలితమ్మ నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బేపారి మహమ్మద్ ఖాన్అన్నమయ్య ఏప్రిల్ 20( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా కేంద్రంరాయచోటి పట్టణం 13 వ వార్డులో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతీమణి శ్రీమతి గడికోట శివ లలితమ్మ చేపట్టిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా,జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ వైఎస్సార్ సీపీ శ్రేణులు.స్థానిక వార్డు కౌన్సిలర్ ఫయాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో గడికోట శివలలితమ్మ ఇంటింటికి వెళ్లి ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని అభ్యర్థించారు.వారికి మైనార్టీ మహిళలు స్వాగతం పలుకుతూ రాబోవు ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మా సంక్షేమ పథకాలను మళ్ళీ మా గడపకు వచ్చేలా రాష్ట్రంలో సిఎం గా జగనన్నను,ఎంపి,ఎమ్మెల్యేలను కచ్చితంగా గెలిపిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా మాట్లాడుతున్న పరిస్థితులు ఉన్నట్లు వారు తెలియజేశారు.రాయచోటి పట్టణంలో గత కొన్ని రోజులుగా ప్రచారం నిర్వహిస్తున్న నేపథ్యంలో మైనార్టీలు,మరి ముఖ్యంగా మైనార్టీ మహిళలు,వృద్దులు చూపిస్తున్నటువంటి ఆదరణ చాలా అభినందనీయం అన్నారు.జగనన్న ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాకు



రావాల్సిన పథకాలు మా గడపకు చేరాయి అని గర్వంగా చెప్పినప్పుడు ఒక నాయకుడు ప్రజలకు అందుబాటులో అంటూ వారికి ఎంత మేలు చేయగలుగుతున్నారు అని అర్థం చేసుకోవచ్చన్నారు.కాబట్టి రాబోవు ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎంపి,ఎమ్మెల్యే లు మంచి మెజార్టితో ఇక్కడి ప్రజలు గెలిపిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు...

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో హెల్త్ మేళా నిర్వహించాలి

## .డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బెగ్

రాయచోటి ఏప్రిల్20 తరణం ప్రతినిధి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో హెల్త్ మేళా శనివారం రోజు నిర్వహించాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (.డి.పి.ఎమ్.ఓ )డాక్టర్ రియాజ్బెగ్ అన్నారు. శనివారం డాక్టర్ రియాజ్బెగ్ చిన్నమండెం మండల పరిధిలోని టి.సాగిబండ పి.హెచ్.సి పరిధిలోని తూర్పు పల్లి లో నిర్వహిస్తున్న 104 సేవలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో శనివారం రోజు హెల్త్ మేళా నిర్వహించి ప్రజలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై మరియు వడదెబ్బ లపై అవగాహన కల్పించాలని,ఓ.ఆర్.ఎస్ ద్రావణం యొక్క ఉపయోగములు,అవి ఎక్కడ లభిస్తాయి,ఎలా తయారు చేసుకోవాలి వంటి వాటి గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. బుధవారం రోజు ఆరోగ్య మందిర్ లలో పనిచేసే సి.హెచ్.ఓ లు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఫలితాలు ఆప్ లో అప్డేట్ చేయాలన్నారు.ప్రతీ రోజు ఓ.పి వివరాలు ఆన్లైన్ చేయాలని ప్రజలకు నిర్ధేశించిన మందులు 14 రకాల పరీక్షలు అందుబాటులో ఎల్లవేళలా ఉంచే విధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం శనివారం రోజు నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ డాటాను యువిన్ పోర్టల్ లో



పరిశీలించారు. ప్రతీ బిడ్డకు సమయానికి వేయాల్సిన టీకాలు గడువు లోపు వేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో పనిచేయు సి.హెచ్.ఓ మరియు సచివాలయ ఏ. ఎన్. ఎమ్,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటా

## నేను రాగానే...పిలిచి మరీ ఇల్లు ఇస్తా అవసరమైతే మరో 43వేలు ఇల్లు కట్టించి ఇస్తా ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు ఏప్రిల్ 20(తరణం బ్యూరో )2014లో చెప్పకుండా...మీరు నన్ను ఏమి అడగకుండానే నెల్లూరు నగరానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశానని...ఈ సారి 2024లో నేనే చెబుతున్నానని...పెండింగ్లో ప్రాజెక్టులన్నీ కంప్లీట్ చేస్తానని...మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... 48డివిజన్ మీరా మొద్దీన్ దర్గా నుండి కుక్కలకుంట మహాలక్ష్మమ్మ గుడి తదితర ప్రాంతాల్లో...సతీమణి పొంగూరు రమాదేవితో కలిసి ఆయన మినీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార రథంపై ప్రజలకి అభివాదం చేస్తూ ప్రచారం చేశారు. నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి మహిళా మహిళా శక్తి టీం, మహిళా నాయకురాళ్లతో కలిసి ప్రచార రథానికి ముందు వెళుతూ...మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ క్రమంలో...డివిజన్లోని ఓ టిఫిన్ దుకాణం వద్ద ఆగిన రమాదేవి... దోసెలు పోసి...వడలు వేసింది. వాటిని ఆమె నారాయణకి ఇచ్చారు. వాటిని తింటూ...ప్రజలతో కాసేపు సరదాగా గడిపారు. పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ...ఏ డివిజన్కెళ్లినా...ప్రజలు చిరునవ్వుతో స్వాగతం చెబుతున్నారన్నారు. దానికి కారణం టీడీపీ ప్రభుత్వంలో చేసిన పనులేనన్నారు. ఈ రోడ్లు వేసింది మీరు...ఈ పార్కులు చేసింది మీరేనని ప్రజలే నాకు చెబుతుండడం నాకు సంతోషంగా ఉందన్నారు.



చేసిన పనులని ప్రజలు మనసులో పెట్టుకుంటారు.. ఆదరిస్తారనే దానికి ఇదే నిదర్శనమన్నారు. ఒకప్పుడు నేను వచ్చినప్పుడు ఈ డివిజన్లోని పార్కుల్లో పందులు దొర్లుతూ ఉండేవని...టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. నెల్లూరు సిటీలోని అన్నీ పార్కులను ఎంతో అద్భుతంగా డెవలప్ చేశామని గుర్తు చేశారు. యువత కోసం ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట వస్తువులు ఇలా ఎన్నో పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. ఈ ప్రభుత్వం పార్కుల్లో మెయింటెన్స్ లేదని...గ్రాస్ అంతా పోయిందని...పార్క్ అంటేనే గ్రాస్ ఎప్పుడూ ఉండాలన్నారు. ఇవన్నీ ఉంటేనే...పార్కు అందంగా ఉంటుందన్నారు. వీటన్నింటిని ప్రజాప్రతినిధులు అధికారుల చేత చేయించాలన్నారు. ఎక్కడ ఏ బిల్డింగ్ పగులగొడుతామా...ఎవరి లైసెన్స్ రద్దు చేద్దామా...ఇవి తప్పితే ప్రజా అవసరాలను ఈ ప్రభుత్వం కానీ...ఈ అధికారులు కానీ చూడడం లేదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజు జిల్లాలో 8 నామినేషన్లు

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-కడప పార్లమెంటుకు 4 నామినేషన్లు దాఖలు**

**- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 నామినేషన్లు దాఖలు**



కడప, ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో 3వ రోజు మొత్తం 8 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు.. కడప పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లను స్వీకరించగా.. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారన్నారు. కడప పార్లమెంటు నియోజకవర్గం (21) న కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైఎస్ షర్మిల రెడ్డి , ఇండిపెండెంట్ అభ్యర్థిగా దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి,ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిన్నపురెడ్డి గోపాల కృష్ణా రెడ్డి





జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ అభ్యర్థిగాజక్కం వెంకట రమణ నామినేషన్ దాఖలు చేశారు.జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గం (131) నాకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా కుందవరం రమేష్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రమోద్ కుమార్ రెడ్డి పి.ఆర్. ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం (132) నకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పుత్తా లక్ష్మి రెడ్డి, జైభీం రావ్ భారత్ పార్టీ అభ్యర్థిగా పసగాని కరుణాకర్ నామినేషన్ దాఖలు చేశారుజిల్లా కేంద్రంలోని కడప పార్లమెంటు తోపాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్ లో అన్ని సదుపాయాలను సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది అని అన్నారు.



# 22న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి నామినేషన్



కమలాపురం, ఏప్రిల్ 20(తరణం విలేఖరి)త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సోమవారం ఎన్నికల అధికారి వద్ద నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు చేపట్టనున్న ఈ కార్యక్రమానికి పలువురు వైసీపీ ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలియజేశాయి..

# యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించాలి

**-ఉపకుల పతికి వినతిపత్రం అందించిన ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్.శశికాంత్ రెడ్డి, డాక్టర్ నీలయ్య**



కడప చిన్న చౌక్ ఏప్రిల్ 20 (తరణం విలేకరి) రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలకు, పాఠశాలలకు ప్రకటించిన విధంగా యోగి వేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులను ప్రకటించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్.శశికాంత్ రెడ్డి డాక్టర్ నీలయ్య యోగి వేమన యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ కి విజ్ఞప్తి చేశారు. జి సి టి ఏ అధ్యాపక సంఘం విజ్ఞప్తి మేరకు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు సైన్స్ విద్యార్థులకు ఎక్స్టర్నల్ ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలిపారు . వేసవి సెలవులను ప్రకటించడానికి చేసిన విజ్ఞప్తికిగాను యూనివర్సిటీ ఒక కులపతి సానుకూలంగా స్పందించారని అన్నారు.

# సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ నామినేషన్

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య**

రాజంపేట .ఏప్రిల్. 20 (తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సిపిఎం కాంగ్రెస్ ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్ గెలవాలని శనివారం ఉదయం నామినేషన్ సందర్భంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి సమద్ థియేటర్ వరకు జరిగినటువంటి ర్యాలీ సందర్భంగా నామినేషన్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ర్యాలీని ఉద్దేశించి ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిజెపి వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారని రోజురోజుకు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతూ నిత్యావసర ధరలు ఆకాశానికి నిచ్చెనలు వేయిస్తున్నారని వారు విమర్శించారు. ఇన్ని సంవత్సరాలలో పాలకులుగా ఉన్నటువంటి రాజంపేటకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ఇక్కడ ఎక్కడైనా ఒక పరిశ్రమ అయినా పెట్టారా ఏ ఒక్కరికైనా ఉపాధి అవకాశాలు చూపించారా రైతులకు అవసరమయ్యే గిడ్డంగులు కట్టించారా యువతకు నైపుణ్య శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశారా విదేశాలకు వెళ్లే యువతను వెళ్లకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు ఏమన్నా కల్పించారా అని అన్నారు. నందలూరు ప్రాంతంలో మూసివేసిన ఆల్విన్ పరిశ్రమ ఏమైనా తెరిపించారా అని ఆయన ప్రశ్నించారు. ఇవి ఏమీ కాకుండా రాజంపేటకు వచ్చినటువంటి మెడికల్ కళాశాలను సైతం మరొక ప్రాంతానికి తరలించకపోతే పాలకులు కళ్ళు మూసుకొని చూస్తూ చేతులు ముడుచుకున్నారన్నారు.ఇండియా కూటమి సీపీఐ తరపున రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుక్కే విశ్వనాథ్ నాయక్ కంకి కొడవలి గుర్తుపై ఓటు టేసి, వేయించి గెలిపించి అసెంబ్లీకి పంపుదాం అని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం ఎల్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సహాయ కార్యదర్శి పి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు చిట్వేలి



రవికుమార్, చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రాధాకృష్ణ, ఎం. శివరామ కృష్ణదేవరా, సాంబశివ, సిద్దిగల శ్రీనివాసులు, మురళి ,సుధీర్ ,తోపు కిష్టప్ప, మనోహర్ రెడ్డి, జ్యోతి చిన్నయ్య, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పండు గోల మనీ సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ నాయుడు పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ సిపిఐ జిల్లా నాయకులు రాజశేఖర్ నాగమ్మ కేశవ్ ప్రసాద్ శివయ్య, యాదయ్య, నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నరసయ్య సురేష్ రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, మన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, వేణుగోపాల్ రెడ్డి మరియు అన్ని ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల నామినేషన్ దాఖలు



కడప ఏప్రిల్ 20 (తరణం బ్యూరో)శనివారం నాడు కడప పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వైయస్ షర్మిలా రెడ్డి నామినేషన్ పత్రాన్ని జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించారు. షర్మిలా రెడ్డి అభ్యర్థిత్వాన్ని తులసి రెడ్డి బలపరిచారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యార న్నారు.తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు రోజురోజుకు ఆదరించడం ఎక్కువైతుందని కాంగ్రెస్ అభ్యర్థి షర్మిలారెడ్డి గెలుపు ఖాయం అని రాష్ట్ర పిసిసి చైర్మెన్ తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటు ఉండే 9 పథకాలు తీసుకురావడంజరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, మహిళలకు వంట గ్యాస్ ధర 500 వరకు సిలిండర్ రేటు, ఐదు లక్షల రూపాయలతో ఇళ్లు అందిస్తామని, యువతి యువకులకు లక్షల 50 వేలు

ఉద్యోగాలు, ప్రతి ఇంటిలో ఒకరు లేదా ఇద్దరు కి నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తామని అన్నారు .వికలాంగులకు ఇంటివద్దే పింఛన్ పంపిణీ చేస్తామని., కుటుంబానికి ఆసరాగా ప్రతి మహిళకు 8500 పెద్ద కొడుకుగా అందిస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు పథకాలతో అధికారంలోకి రావడం జరిగిందనీ ఆరు పథకాలతో తెలంగాణలో రావడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్లో 9 పథకాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.షర్మిలారెడ్డి మాట్లాడుతూ.. కడప లోక్ సభ కు పోటీ చేయాలని కడప ఎంపీగా చూడాలని స్వర్గీయ వివేకానంద రెడ్డి గారి చివరి కోరిక అని అన్నారు. ఆ కోరికను నెరవేర్చేతందుకు,వివేకానంద రెడ్డి ఆత్మశాంతి కోసం హస్తం గుర్తు మీద ఓటు వేసి వైయస్ షర్మిల రెడ్డి ని కడప ఎంపీగా గెలిపించాలని డాక్టర్ నర్రెడ్డి సునీత రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై... 550 ఫిర్యాదులకు పరిష్కారం

**-జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!**

**-కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...**

**564 ఫిర్యాదులకు 550 పరిష్కారం, రూ.3,69,35,295 ల నగదు, రూ.7,30,15,938 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్**

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

కడప, ఏప్రిల్ 20( తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 564 ఫిర్యాదులు అందగా.. 550 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 20-04-2024 (శనివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేశారు. మొత్తం 564 ఫిర్యాదులు అందగా.. 550 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 14 ప్రోగ్రెస్ లో ఉన్నాయి అని అన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 349 కేసులు నమోదు కాగా అందులో 215



నిజనిర్ధారణ కాగా, 134 నిరాధారమైనవిగా గుర్తించడమైనది అని అన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (20-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,69,35,295 ల మేర నగదు, రూ.7,30,15,938 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది అని అన్నారు. 1,028 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.